ఓం... ఓం... తెలుగుపదానికి జన్మదినం... ఇది జానపదానికి జ్ఞానపదం...

ఏడు స్వరాలే ఏడు కొండలై వెలసిన కలియుగ విష్ణు పదం....

అన్నమయ్య జననం... ఇది అన్నమయ్య జననం... ఇది.. అన్నమయ్య.. జననం...

అరిషడ్వర్గం తెగనరికే.. హరికడ్గమ్మిది నందకము... బ్రహ్మలోకమున బ్రహ్మ బారతి నాదాసీసులు పొందినదై...

శివలోకమ్మున చిద్విలాసమున డమరుక ధ్వనిలో గమకితమై....

దివ్యసభలలో నవ్యలాస్యముల పూబంతుల చేబంతిగ ఎగసి...

నీరద మండల నారద తుంబుర మహతీ దానపు మహిమలు తెలిసీ...

సితహిమకంధర యతిరాజ్సభలో తప: పలమ్ముగ తలుకుమని..

తల్లితనముకై తల్లడిల్లు ఆ లక్కమాంబ గర్భాలయమ్ములో....

ప్రవేసించె ఆ నందకము... నందనానంద కారకము...

అన్నమయ్య జననం... ఇది అన్నమయ్య జననం... ఇది.. అన్నమయ్య.. జననం...

పద్మావాతియే పురుడు పోయగా... పద్మాసనుడే ఉసురు పోయగ....

విష్ణు తేజమై... నాదబీజమై....

ఆంధ్ర సాహితీ అమర కోశమై.... అవతరించెను అన్నమయ... అసతోమా సద్గమయ....

అవతరించెను అన్నమయ... అసతోమా సద్గమయ....

పాపడుగా నట్టింట పాకుతూ.. బాగవతము చేపట్టెనయ....

హరినామమ్మును ఆలకించక.. అరముద్దలనే ముట్టడయ....

తెలుగు బారాతికి, వెలుగు హారతై... యదలయలో పదకవితలు కలయ...

తాళ్ళపాకలో ఎదిగె అన్నమయ.. తమసోమా జ్యోతిర్గమయ...

తమసోమా జ్యోతిర్గమయ... తమసోమా జ్యోతిర్గమయ...

www.teluguLyrics.org